# June - 2022

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కార్యక్రమానికి హాజరైన రైతులు

భాకరాపేట: రైతు సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్ రెడ్డి అన్నారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం భాకరాపేటలో కిసాన్ సమ్మాన్‌పై ప్రధానమంత్రి ప్రసంగం, రైతులతో ముఖాముఖి కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం చేశారు. రాస్ మోహన్, సర్పంచ్ సాకిరి భూపాల్, వ్యవసాయ అధికారి సంజీవరెడ్డి, ఖాధర్ బాషా, ఉద్యాన అధికారి శివకుమారి పాల్గొన్నారు.

సాక్షి Wed, 01 June 2022 https://epaper.sakshi.co

epaper.eenadu.net

Main Edition | TIRUPATI | SUN

Suicide: ప్రేయసి

OLYMP TRADE Maha Jantar Index



### కేంద్ర వ్యవసాయ పథకాలు సద్వినియోగం చేసుకోండి

## యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు



సాక్షి Sat, 04 June 2022 https://epaper.sakshi.

ఆంధ్రప్రభ

## రైతులు వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలి



## ఆధునిక పద్ధతులతో వ్యవసాయం లాభసాటి

ఏర్పేడు : వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అవలంబిస్తే లాభసాటిగా ఉంటుందని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త దివ్య అన్నారు. బుధవారం మండలంలో పాపానాయుడుపేట రాస్ సేవా కేంద్రంలో రైతు రుణమేళా సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ, రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలన్నారు. సేంద్రియ ఎరువులతో భూసారం పెరగడమే తక్కువ ఖర్చుతో కాకుండా ఆరోగ్యకరమైన దిగుబడులు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో రాస్ మహిళా భారతి ప్రాజెక్ట్ అధికారి బాలాజీరెడ్డి, గౌరి, ప్రసాద్, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దివ్య

సాక్షి Thu, 09 June 2022 https://epaper.sakshi.com/c/68531800

## చామంతి సాగుకు ఇదే అదను





సాక్షి Sat, 25 June 2022

## ఘనంగా ఆచార్య ఎన్‌జీ రంగా 27వ వర్ధంతి వేడుకలు

రేణిగుంట, జూన్ 9 ప్రభాతవార్త:





రైతు బాంధవుడు, స్వతంత్ర్య సమర యోధుడు, కిసాన్ లీడర్ ఆచార్య ఎన్‌జీ రంగా 27వ వర్ధంతిని రేణిగుంట మండలం చైతన్యపురం(తిరుపతి) రాస్ కృషి విజ్ఞానకేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ శ్రీనివాస్ ఆచార్య ఎన్‌జీ రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, రైతుల అభివృద్ధి కోసం ఆచార్య ఎన్‌జీ రంగా చేపట్టిన వివిధ రైతు ఉద్యమాలు గురించి వివరించారు. కార్యక్రమంలో కేవీకే సిబ్బంది వెంకటేష్, ప్రియాంక, గోవిందస్వామి, రాస్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

వార్త Fri, 10 June 2022 https://epaper.vaartha.com/c/68533625

## వేరుశనగ విత్తనకాయలు పంపిణీ

రేణిగుంట: మండలంలోని కరకంబాడి పంచాయతీ వనస్థలిలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం వెదురుకుప్పం మండలానికి చెందిన 50మంది రైతులకు ధరణి, ధీరజ్ రకం వేరుశనగ విత్తనకాయలను ఉచితంగా పంపిణీ చేశారు. రాస్ కేవీకే భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి సహకారంతో నూనెగింజల సామూహిక ప్రదర్శన క్షేత్రాల నిమిత్తం రైతులకు ఈ విత్తనాలను పంపిణీ చేసినట్లు కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ, ధీరజ్, ధరణి రకం వేరుశనగ విత్తనాలు 110 నుంచి 120 రోజుల పంట కాలాన్ని కలిగి బెట్టను, తెగుళ్లను తట్టుకుని అధిక దిగుబడులు ఇస్తాయన్నారు. రాస్ సంయుక్త కార్యదర్శి ఎం.మమత రైతులకు సమగ్ర పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేవీకే శాసత్రవేత్తలు దివ్య, సుధాకర్, శ్రీలత, పద్మజ, మిధున్ తదితరులు పాల్గొన్నారు.



వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తున్న రాస్ సంయుక్త కార్యదర్శి మమత

సాక్షి Sun, 26 June 2022 https://epaper.sakshi.com/c/68829770

## రాస్ కే.వి.కే ద్వారా కంది విత్తనం పంపిణీ



## బంతినారు పంపిణీ

రేణిగుంట: మండలంలోని కరకంబాడి పంచాయతీ వనస్థలి రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం రైతులకు బంతినారును కేవీకే వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తూర్పు మండలాల రైతులు బంతి, చామంతి, సంపంగి పూలసాగు చేసేందుకు అనుకూల పరిస్థితులున్నాయన్నారు. బంతిలోని ప్రధాన రకాలు ఆర్కాబీ, అక్కాగ్ని, ఎండీయూ-1, రాయల్ ఎల్లో, జెయింట్ ఎల్లో మొదలైనవి సాగుకు అనుకూలమన్నారు. సీజన్‌లో చీడపీడల బెడద కూడా తక్కువగా ఉంటుందన్నారు. రెండు మాసాల్లో దిగుబడి వచ్చే బంతిపూల సాగుతో అధిక లాభాలను సాధించవచ్చన్నారు.

సాక్షి తిరుపతి Sun, 19 June 2022
https://epaper.sakshi.com

epaper.eenadu.net
Main Edition | TIRUPATI | SUN
తాజా ఇకపై ఆఫ్‌లైన్‌లో జీమెయిల్ సేవలు.

## భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం

నారాయణవనం: రైతులు మట్టి నమూనా పరీక్షలు చేయించుకొని భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యాన్ని చేపడితే ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు మంచి ఫలితాలు పొందవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాసులు తెలిపారు. సోమవారం మండలంలోని కొండలచెరువు గ్రామంలో రాస్‌కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించారు. పరీక్ష ఫలితాలు 15 రోజుల్లో వస్తాయని రోటరీక్లబ్ సభ్యుడు దామోదరనాయుడు తెలిపారు. శాస్త్రవేత్త పద్మజ పట్టు రైతులు మల్బరీ తోటలో మట్టి నమూనాలను ఏ విధంగా సేకరించాలో ప్రయోగాత్మకంగా చూపించారు.

epaper.eenadu.net
Main Edition | TIRUPATI | SUN
తాజా naskar: నటి స్వర భాస్కర్‌ను చం



ఔషధ, సుగంధ మొక్కలను పంపిణీ చేస్తున్న రాస్ కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు

## ఔషధ మొక్కల పెంపకంతో సత్ఫలితాలు

తొట్టంబేడు(ఏర్పేడు), న్యూస్‌టుడే: ఔషధ, సుగంధ మొక్కల పెంపకంతో సత్ఫలితాలను సాధించవచ్చునని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.శ్రీనివాసులు తెలిపారు. తొట్టంబేడు మండలంలోని బోనుపల్లెలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించి రైతులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన ఔషధ, సుగంధ మొక్కల సంస్థ సహకారంతో మొక్కల పెంపకంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిమ్మగడ్డ, తులసి, సన్నారి, మారేడుగడ్డలు, శ్రీగంధం, సర్పగంధ వంటి మొక్కలు పెంపకం, మార్కెటింగ్, నూనె తీసే విధానం గురించి అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు కోటేష్‌కుమార్, కిరణ్ కుమార్, శ్రీనివాస్, పద్మజ, సుధాకర్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## భూసార పరీక్షలతో అధిక లాభాలు

కెవికె శాస్త్రవేత్త శ్రీనివాసులు

వెదురుకుప్పం, జూన్ 22 ప్రభాతవార్త :



భూసార పరీక్షలతో వ్యవసాయంలో అధిక లాభాలు ఎ ం ద ఁ డ ఁ ం సాధ్యమవుతుందని తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాసులు పేర్కొన్నారు. మన దేశం స్వాతంత్ర్యం సాధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఆజాదీకా అమృత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో బుధవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం సమావేశ భవనంలో వ్యవసాయంలో ఎరువుల వినియోగం ప్రపంచ మోగా దినోత్సవం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు చేయించడం వలన భూమిలో లోపించిన పోషక పదార్థాలను గుర్తించి అవసరమైన ఎరువులు వాడటం వలన అధిక దిగుబడి పొందవచ్చన్నారు. భూసార పరీక్షల ప్రాధాన్యత, ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ ఎరువుల వాడకం, ఉపయోగాలను తెలియజేశారు. ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసే వివిధ పంటలు. చేపట్టవలసిన సమగ్ర యాజమాన్య పద్ధతులు, అటవీ పంటల సాగు గురించి వివరించారు. ఎంపిడివో సుధాకర్‌రావు, ఉద్యానవన శాస్త్రవేత్త సుధాకర్, శాస్త్రవేత్త దివ్య, విస్తరణ శాస్త్రవేత్త రామకుమార్, మిథున్, పెద్ద సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

వార్త Thu, 23 June 2022
https://epaper.vaartha.com/c/68768355

epaper.andhrajyothy.com
ABN ఆంధ్రజ్యోతి

## వ్యవసాయ రంగ అభివృద్ధికి రూ.1.75 కోట్ల రుణాలు

రేణిగుంట, జూన్ 28: మండలంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి కెనరా బ్యాంకు రూ.1.75 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు ఆ బ్యాంకు [illegible] తెలిపారు. రేణిగుంట పాత చెక్‌పోస్టు కూడలిలో ఉన్న కెనరా బ్యాంకు ప్రాంగణంలో మంగళవారం మెగా రుణమేళా నిర్వహించారు. కరకంబాడి, కృష్ణాపురం శాఖల పరిధిలో రైతులకు రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రుణాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు డివిజనల్ మేనేజర్ [illegible], బ్రాంచ్ మేనేజర్లు [illegible], రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.



మహిళా రైతులకు చెక్కులు అందజేస్తున్న కెనరా బ్యాంకు అధికారులు